RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 123 శనివారం, మార్చి 01 2025 , పేజీలు - 4 వెల : 2/-
https://epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH




- దేశ ప్రగతి, రక్షణకు నూతన ఆవిష్కరణలు అవసరం
- గచ్చిబౌలిలో నేషనల్ సైన్స్‌డే ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

# దేశ రక్షణలో హైదరాబాద్ కీలకం

/హైదరాబాద్,ఫిబ్రవరి28: దేశాన్ని రక్షించడంలో హైదరాబాద్ అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు గచ్చిబౌలి స్టేడియంలో శుక్రవారం నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఎగ్జిబిషన్‌ను కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. డీఆర్‌డీవో, డిఫెన్స్, ఏరోస్పేస్ ఉత్పత్తులకు చెందిన 200 స్టాల్స్ ప్రదర్శించారు. డిఫెన్స్, ఏరోస్పేస్ రంగంలో భారత సామర్థ్యాలను ప్రదర్శించేలా స్టాల్స్ ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్ జరగనుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ దేశ రక్షణ బాధ్యత యువతీ యువకులపై ఉందని చెప్పారు. బీడీఎల్, డీఆర్డీఓ, మిదానీ, హెచ్ఏఎల్ వంటి దేశ రక్షణ కోసం రాకెట్లు, మిస్సైల్స్ తయారు చేస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి హైదరాబాద్ నగరం, హైదరాబాద్ చుట్టూ పరిశ్రమలు ఉన్నాయన్నారు. లక్షలాది మంది విద్యార్థులకు దేశభక్తి , దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతపై వారిలో స్ఫూర్తిని, అవగాహన కల్పించడానికి ఈ ప్రత్యేకమైన ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రతి ఏటా లక్షకుపైగా ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు, ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్

వివరాలు 2లో

# కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువే

- విభేదాలు అన్నవి ఉత్తిమాటలేనన్న మీనాక్షి
- లేక్‌వ్యూలో మీనాక్షిని మర్యాదపూర్వకంగా కలిసిన సిఎం




/హైదరాబాద్,ఫిబ్రవరి28: పార్టీలో ఎలాంటి అంతర్గత విభేదాలు లేవు.. మా పార్టీలోనే ప్రజాస్వామ్యం ఎక్కువగా ఉందని కాంగ్రెస్ పార్టీ కొత్త ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ అన్నారు. తెలంగాణలో పనిచేసే అవకాశం వచ్చింది.. పీసీసీ చీఫ్, సీఎం, ఇతర నేతలు, కార్యకర్తలను కలుపుకొని పనిచేస్తానన్నారు. పార్టీ పటిష్టతకు, రాజ్యాంగ పరిరక్షణకు అందరం కలిసి పనిచేస్తా మన్నారు. పార్టీ అధిష్టానం ఇచ్చిన బాధ్యతలను నెరవేరుస్తానని చెప్పారు. రాహుల్ గాంధీ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లఢానికి కృషి చేస్తానన్నారు. శుక్రవారం లేక్‌వ్యూలో

వివరాలు 2లో

# సొరంగ ప్రమాదంలో 8 మంది సజీవ సమాధి

- అత్యాధునిక రాడార్‌తో గుర్తించిన అధికారులు
- బురదలో కూరుకు పోయిన వారి శవాలు
- బయటకు తీసుకుని వచ్చేందుకు శ్రమిస్తున్న సిబ్బంది



నాగర్‌కర్నూలు,ఫిబ్రవరి28: శ్రీశై లం లిఫ్ట్ బకింగ్ కెనాల్ టన్నెల్‌లో చోటుచేసుకున్న ఘోర ప్రమాదంలో ఎనిమిది మంది సజీవ సమాధి అయ్యారు. మృతుల్లో ఆరుగురు కార్మికులు, ఇద్దరు ఇంజనీర్లు ఉన్నారు. ప్రమాదం జరిగినప్పటి నుంచే అధికారులు, రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగి క్షతగాత్రుల ఆచూకీ కోసం గాలిస్తున్నారు. మట్టిలో వారు మూడు మీటర్ల లోతులో కూరుకుపోయినట్లు అధునాతన పరికరాలు సూచించాయి. వీరు బతికి

వివరాలు 2లో



# 2న నగరంలో ఉపరాష్ట్రపతి పర్యటన

**భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ సమీక్ష**

/హైదరాబాద్,ఫిబ్రవరి28:మార్చి 2వ తేదీన రాష్ట్రంలో ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కడ్ పర్యటిచనున్నారు. ఈ సందర్భంగా తగిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో శుక్రవారం సచివాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో

వివరాలు 2లో

# మామునూరు ఎయిర్‌పోర్టుకు రెక్కలు

- విమానాశ్రయ విస్తరణకు కేంద్రం ఆమోదం
- ఉత్తర్వులు జారీ చేసిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి28: వరంగల్ నగర ప్రజలకు కేంద్రం శుభవార్త అందించింది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎయిర్‌పోర్ట్ కలనినెర వేర్చింది. వరంగల్ జిల్లాలోని మామూ నూర్‌లో విమానాశ్రయ అభివృద్ధికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు కేంద్రం అనుమతి ఇవ్వడంపై సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి కొండ సురేఖ, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శంషాబాద్ నుంచి 150 కిలోమీటర్ల దూరంలో మరో ఎయిర్‌పోర్టు ఉండరాదని జిఎంఆర్ సంస్థ గతంలో ఒప్పందం చేసుకుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం, రామ్మోహన నాయుడు జరిగిన చర్చల తర్వాత జిఎంఆర్

వివరాలు 2లో

# రాష్ట్రంలో అస్తవ్యస్తంగా కాంగ్రెస్ పాలన : కేటీఆర్



హైదరాబాద్,ఫిబ్రవరి28: రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తంగా మారిందని, ఏరంగం సంతోషంగా లేదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాపాలన పరాకాష్టకు చేరిందని అన్నారు. విషాదంలోనూ మంత్రులు వినోదం పొందుతున్నారని కేటీఆర్ నిప్పులు చెరిగారు. హెలికాప్టర్ యాత్రలు చేస్తూ.. చేపకూర విందులతో ఎంజాయ్ చేస్తున్నా రంటూ కాంగ్రెస్ మంత్రులపై కేటీఆర్ విరుచుకుపడ్డారు. హాస్టల్ విద్యార్థులకు మాత్రం అన్నం పెట్టకుండా పస్తులు ఉంచుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. విద్యార్థులకు కనీసం తిండి పెట్టలేని దుస్థితిలో రేవంత్ ప్రజా ప్రభుత్వం ఉందన్నారు. "అన్నం వండలేదు గుడిలో తినండి" అని నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం కొండనాగుల ఎస్టీ బాలుర హాస్టల్ సిబ్బంది విద్యార్థులకు ఆదేశాలు ఇవ్వడం దారుణమన్నారు. కొండనాగులలోని ఎస్టీ బాలుర హాస్టల్‌లో శివరాత్రి పండుగ రోజు 380 మందికి గాను 200 మంది

వివరాలు 2లో

# మహిళల కోసం మినీ ఇండస్ట్రియల్ పార్క్

- దళిత పారిశ్రామికవేత్తలకు మరింత ప్రయోజనం
- ఫిక్కీ సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



హైదరాబాద్,ఫిబ్రవరి28: రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళల కోసం మినీ ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేస్తా మని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు, పారిశ్రామికవేత్తలు, అధికారులతో కూడిన ప్రత్యేక బృందాన్ని నియమిస్తాం.

వివరాలు 2లో

# కేబీఆర్ పార్కు విస్తరణ పనులపై హైకోర్టులో విచారణ

- పిటిషనర్ల వినతి స్వీకరించి తగు నిర్ణయం తీసుకోవాలని ఆదేశం



వివరాలు 2లో

# భాజాపా పాలనలో అణచివేత విధానాలు

- పిసిసి విస్తృత స్థాయి సమావేశంలో ఉత్తమ్



వివరాలు 2లో

# కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి 9 పేజీల లేఖ

- ప్రాజెక్టుపై కిషన్‌రెడ్డిని, ప్రధానిని కలిసిన విషయాన్ని గుర్తుచేసిన రేవంత్
- మెట్రో విస్తరణకు ఐదు కారిడార్ల ప్రతిపాదలను చేశామని వివరణ
- తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని లేఖలో పేర్కొన్న సీఎం



హైదరాబాద్,ఫిబ్రవరి28:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి 9 పేజీల లేఖ రాశారు. 'తెలంగాణ రాష్ట్రానికి ప్రాజెక్టుల మంజూరులో కేంద్ర క్యాబినెట్ మంత్రిగా మీ బాధ్యతను గుర్తు చేయడం కోసం లేఖ' అని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రాలకు ప్రాజెక్టుల మంజూరులో సీఎం రేవంత్ రెడ్డి అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారన్న వ్యాఖ్యలు పూర్తి బాధ్యతారాహిత్యమని, తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రిగా తెలంగాణకు కిషన్ రెడ్డి ఏం చేశారో

వివరాలు 2లో

మన ప్రజాప్రతినిధి దినపత్రిక



# నేరేడుచర్ల జిల్లా పరిషత్ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక) :** నేరేడుచర్ల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొని వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులు తయారు చేసి ప్రదర్శించారు. విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ మరియు డ్రాయింగ్ పోటీలను నిర్వహించి విజేతలకు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు చేతుల మీదుగా బహుమతుల ను పంపిణీ చేశారు విద్యార్థులను ఉద్దేశించి హెచ్ఎం బట్టు మధు మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞానశాస్త్ర ఆవిష్కరణలపట్ల



అవగాహన పెంపొందించుకొని చదువుల్లో రాణిస్తూ భవిష్యత్తు భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు "రామన్ ఎఫెక్ట్" ద్వారా ప్రఖ్యాత నోబెల్ బహుమతి సాధించిన సర్ సివి రామన్ విజ్ఞానశాస్త్ర వికాసానికి అందించిన సేవలు అనన్య సామాన్య మని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరబాబు, సైదులు, రషీద్ ఖాన్, జానకి రాములు, శౌరి, వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ, నరసింహారావు, నాగమణి, హుస్రు న్, వెంకటేశ్వర్లు, భానుమతి, జానయ్య, వెంకటరెడ్డి, యాదగిరి, రామ్మూర్తి బాలు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రావు,లాల్ సాహెబ్, సరస్వతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# బొల్లారం రీసాల బజార్ లో భవాని పోలీ క్లినిక్ సీజ్

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ మల్కాజ్గిరి :**మేడ్చల్ – మల్కాజ్గిరి,క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ( సి ఈ ఏ ) ఉల్లంఘన లపై చర్యల్లో భాగంగా, మేడ్చల్ –మల్కాజ్గిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. సీ. ఉమా గౌరి మరియు డా. వినోద్, జిల్లా ప్రోగ్రాం అధికారి క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టంరిసాలా బజార్, బొల్లారం వద్ద ఉన్న భవాని పోలీ క్లినిక్‌ను సీజ్ చేశారు. ఈ క్లినిక్ అనేక సంవత్సరాలుగా నడుస్తున్నప్పటికీ, నమోదును చేయించుకోక పోవడంతో,ప్రజల ఆరోగ్యానికి ప్రమాదం కలిగించే విధంగా అనియంత్రిత వైద్య సేవలను అందించడం గుర్తించబడింది. అధికారిక తనిఖీ సందర్భంగా, నిర్వాహకులు నకిలీ జనరల్ ఫిజీషియన్‌గా అవతారమెత్తి, శక్తివంతమైన యాంటీబయాటిక్స్ రాయడం, ఇన్ఫ్యూషన్లు ఇవ్వడం వంటి అనుచిత వైద్య చర్యలు చేపడుతున్నట్లు బయటపడింది,ఇది ఆయన విద్యార్హతలకు, చట్టబద్ధమైన పరిధిలో లేదు. భవాని క్లినిక్ అనుభవం లేని, అర్హత లేని వ్యక్తులచే నడపబడుతుందనే ఫిర్యాదు ఆధారంగా




ఆకస్మిక తనిఖీ నిర్వహించగా,క్లినిక్ (సి ఈ ఏ)చట్టాన్ని ఉల్లంఘిస్తూ,అక్రమంగా ఆలోపథిక్మందులుఅందించడంతో పాటు, ప్రజల




జీవితాలను ప్రమాదంలోకి నెడుతున్నట్లు తేలింది. చట్ట పరమైన పరిణామాలను బహిరంగంగానే అవగాహన ఉన్నప్పటికీ, నిర్వాహకులు ఇంకా అక్రమ వైద్య సేవలు కొనసాగించడాన్ని ధృవీకరించడంతో, భవాని క్లినిక్‌ను అధికారికంగా "సీజ్" చేశారు.

# మామునూరు ఎయిర్‌పోర్టుకు రెక్కలు


(మొదటి పేజీ తరువాయి)

సంస్థ కూడా ఎలాంటి అభ్యంతరం లేదని తెలపింది. దీంతో విమానాశ్రయ పనులు చేపట్టేందుకు పౌర విమానయాన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే ఎయిర్‌పోర్ట్ పరిధిలో 696 ఎకరాల స్థలం ఉంది. ఆ భూమికి అదనంగా మరో 253 ఎకరాల భూమి కొంత రన్‌వే విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ), నేవిగేషన్ ఇన్‌స్ట్రుమెంట్ ఇన్‌స్టలేషన్ నిర్మాణాలు చేపట్టనున్నారు. ఈ మేరకు భూసేకర జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.205 కోట్లను విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు మామూనూరు ఎయిర్ పోర్ట్ ఆపరేషన్స్‌కి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు ఇచ్చారు. జీఎంఆర్ అంగీకారం తెలపడంతో విమానాశ్రయం పనులు చేపట్టేందుకు పౌరవిమానయాన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టాలని ఎయిర్ పోర్ట్ అథారిటీని రామ్మోహన్ నాయుడు ఆదేశించారు. మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కి.మీ. ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థ విరమించుకుంది. నిజాం కాలంలో మామునూరు నుంచి వాయుదూత్ విమానాలు నడిచేవి. భారత్, చైనా యుద్ధ సమయంలో కీలక సేవలందించాయి. దాదాపు 32 ఏళ్ల కిందట మూతపడిన మామునూరు విమానాశ్రయానికి మళ్లీ 'రెక్కలు' రానున్నాయి. అప్పుడప్పుడు శిక్షణ ఎయిర్‌క్రాఫ్ట్‌లు నడుస్తున్న ఈ విమానాశ్రయం నుంచి మళ్లీ విమానం ఎగరనుంది. రాష్ట్ర ప్రభుత్వం చొరవతో మామునూరు ఎయిర్‌పోర్టు కల సాకారమైందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి రావడంతో ఎయిర్‌పోర్టు పనులు వేగవంతం అవుతాయన్నారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు కేంద్రం అనుమతి తెలపడం పట్ల మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేంద్ర పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

# కేబీఆర్ పార్కు విస్తరణ పనులపై హైకోర్టులో విచారణ

● పిటిషనర్ల వినతి స్వీకరించి తగు నిర్ణయం తీసుకోవాలని ఆదేశం

/హైదరాబాద్,ఫిబ్రవరి28:నగరంలోని కేబీఆర్ పార్కురహదారి విస్తరణకు సంబంధించి తెలంగాణ



హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. రహదారి విస్తరణ వల్ల 306 ఇళ్లు, వ్యాపార సముదాయాలు కోల్పోతున్నామని రోడ్డు నెం 92లో ఉన్న కాలనీవాసుల పిటిషన్ వేశారు. 100 నుంచి 120 ఫీట్ల వరకు విస్తరణ చేపడుతున్నారనట్లు పిటిషనర్లు తెలిపారు. విరంచి ఆస్పత్రి చౌరస్తా నుంచి కేబీఆర్ పార్కు మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు విస్తరణ చేయాలని నిర్ణయించారని, రహదారి విస్తరణపై సీఎస్, జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చామని కాలనీవాసులు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇళ్లకు, వ్యాపార సముదాయాలకు మార్కింగ్ వేస్తూ భయాందోళనకు గురిచేస్తున్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. రహదారికి మరోవైపు ప్రభుత్వ భూమియే ఉందన్నారు. అటువైపే పూర్తిగా విస్తరణ చేపడితే నష్టం తగ్గుతుందని పిటిషనర్లు కోర్టుకు తెలిపారు. దీనిపై విచారించిన హైకోర్టు.. మరోసారి జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వాలని పిటిషనర్లను ఆదేశించింది. పిటిషనర్ల వినతిపత్రాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌కు న్యాయస్థానం ఆదేశిస్తూ.. పిటిషన్లపై విచారణ ముగించింది.

# 6న తెలంగాణ కేబినేట్ భేటీ

● పలు కీలక అంశాలపై చర్చ



/హైదరాబాద్,ఫిబ్రవరి28: రాష్ట్ర మంత్రివర్గ సమావేశం మార్చి 6వ తేదీన నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు. రాష్ట్రంలో రెండో దఫా కులగణన నిర్వహించిన నేపథ్యంలో వాటికి సంబంధించిన గణాంకాలపై కేబినెట్ చర్చించనుంది. అలాగే బిసిలకు రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు మార్చిలో ప్రత్యేకంగా అసెంబ్లీని సమావేశపరుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ఈ అంశాలపై కూడా మంత్రి మండలి చర్చించే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. అలాగే రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారికి కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ కారణంగా పలు జిల్లాల్లో ఈ విషయంలో తర్జనభర్జన జరుగుతోంది. మార్చి 3వ తేదీతో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియనుంది. దీంతో కొత్త రేషన్ కార్డుల పంపిణీపై కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉందని సమాచారం.

# సొరంగ ప్రమాదంలో

(మొదటి పేజీ తరువాయి)

ఉంటారన్న ఆశతో చేపట్టిన పనులకు అవరోధాలు కలిగినా ముందుకు సాగారు. గ్రౌండ్ పెనట్రేటింగ్ రాడార్ మెషీన్ ద్వారా మట్టిలో కూరుకుపోయిన 5 మృతదేహాలు గుర్తించారు. ఈ 5 మృతదేహాలను వెలికి తీయడానికి మరి ంత సమయం పడుతుందని, కొన్ని మీటర్ల లోతు మట్టిలో మృతదేహాలు కూరుకు పోయి నట్లు తెలుస్తోంది. మిగతా ముగ్గురి మృత దేహాల కోసం గాలిస్తున్నారు .ప్రమాద స్థలం లో రక్షణ చర్యలను వేగవంతం చేసేందుకు నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ రంగంలోకి దిగింది. భూమిలో కూరుకు పోయిన వారి స్థితిని తెలుసుకు నేందుకు ఆధునిక టెక్నాలజీని ఉపయోగి స్తోంది. జీరో గ్రావిటీ పెనట్రేటింగ్ రాడార్ టెక్నాలజీని ఉపయోగించి, భూమిలోకి తొలగిపోయిన వారిని గుర్తించేందుకు ప్రత్యేక బృందం శ్రమిస్తోంది. మిషన్ ఆధారంగా ఎన్జీఆర్ఐ బృందం టన్నెల్‌ను పూర్తిగా స్కాన్ చేసింది. దీని సాయంతో టన్నెల్‌లో ఐదు అనుమానాస్పద ప్రదేశాలను గుర్తించింది. ఈ ప్రాంతాల్లో శరీర నిఘా కోసం మార్కింగ్ నిర్వహించారు. రక్షణ బృందాలు ఆచూకీని కనుగొని, బాధితుల మృతదేహాలను వెలికితీసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.

# మహిళల కోసం మినీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక బృందం ఇచ్చే నివేదిక ఆధారంగా దళిత పారిశ్రామికవేత్తలకు మరింత ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకుంటామని శ్రీధర్‌బాబు తెలిపారు. ఫిక్కిలో నిర్వహించిన తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ ఎంటర్‌ప్రైజెస్ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇండస్ట్రియల్ పార్కుల్లో ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు 10 శాతం ప్రత్యేకంగా కేటాయిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఎదిగితేనే సమాజం అభివృద్ధి చెందుతుంది. చేవెళ్ల డిక్లరేషన్‌లో దళితులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం కచ్చితంగా నెరవేరుస్తుంది. దళితుల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమే. ఓవైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతూనే.. మరోవైపు సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించాం. పారిశ్రామికవేత్తలకు రాయితీగా అందాల్సిన బకాయిలు రూ.4500 కోట్లకు పైనే ఉన్నాయి. వీటిలో రూ.2,200 కోట్లు ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకే రావాల్సి ఉంది. మేం అధికా రంలోకి రాగానే ఈ బకాయిల చెల్లింపుపై దృష్టి సారించాం. వచ్చే నెలలో రూ.300 కోట్లు చెల్లిస్తాం. ఎక్కువ మంది కార్మికులకు ఉపాధి అందించే ఎంఎస్ఎంఈ ప్రత్యేక పాలసీ తీసుకొచ్చాం. స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేసి పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యమున్న మానవ వనరులను అందిస్తాం. కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. రుణాలు పొందటంలో ఔత్సాహిక ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తాం. తమిళనాడు, కర్ణాటకలో పారిశ్రామిక విధానాలపై అధ్యయనం చేయడానికి కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు.

# కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి

(మొదటి పేజీ తరువాయి)

చెప్పాలన్నారు. తెలంగాణ అభివృద్ధికి హైదరాబాద్ మెట్రో ఫేజ్, ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్), మూసీ పునరుజ్జీవనం, రీజినల్ రింగ్ రైలు, డ్రైపోర్ట్ ఏపీలోని బందరు సీ పోర్టుకు గ్రీన్ ఫీల్డ్ రహదారి కీలకమని అన్నారు. వాటి నిర్మాణాలకు సంబంధించి అనుమతుల కోసం కేంద్ర ప్రభుత్వ విధివిధానాలను పూర్తిగా పాటిస్తున్నామని తెలిపారు. ఆయా ప్రాజెక్టుల సాధన కోసం ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులతో పాటు మిమ్మల్ని (కిషన్ రెడ్డి) కలిసిన విషయాన్ని గుర్తు చేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మెట్రో ఫేజ్ -1 69 కి.మీ. నిర్మాణాన్ని ఉమ్మడి రాష్ట్రంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. మెట్రో రాకతో హైదరాబాద్ నగరంలో అభివృద్ధి పరుగులు పెట్టిందని, గత పదేళ్లలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 ప్రాజెక్ట్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, సీఎంగా తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత హైదరాబాద్ మెట్రో ఫేజ్-11 ప్రాజెక్టుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించామని తెలిపారు. మెట్రో సేవలను విస్తరించడమే లక్ష్యంగా అయిదు కారిడార్లను ప్రతిపాదించామన్నారు

# ఘనంగా 9వ వివాహ వార్షికోత్సవం వేడుకలు



**మనప్రజాప్రతినిధి//పెన్ పహాడ్, ఫిబ్రవరి 28:**మండల పరిధిలోని నాగుల పహాడ్ గ్రామానికి చెందిన యువ కాంగ్రెస్ నాయకుడు ఒగ్గు సైదులు- పుష్పలత 9వ వివాహ వార్షికోత్సవ వేడుకలను గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి వివాహ ది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఈ జంటను పుష్పగుచ్చం, శాలువాలతో ఘనంగా సన్మానించి కేకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఒగ్గు దేవయ్య, దేవాలయ కమిటీ చైర్మన్ పోగుల జానయ్య గౌడ్, మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ సంకరమద్ది సుధీర్ రెడ్డి, నారాయణ కృష్ణారెడ్డి, ఏపూర్ నగేష్, నంద్యాల హరీష్ రెడ్డి, టి ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల ఇంద్రయ్య, శంకరమద్ది జగ్గారెడ్డి, గాజుల కిరణ్, మేడి కృష్ణ, రమేష్, కొండ నాగయ్య, గాజుల నాగయ్య, మీసాల వెంకన్న, మామిడి రమేష్, మామిడి నాగరాజు, ఒగ్గు వీతేష్ తదితరులు పాల్గొన్నారు.

# హరీశ్‌రావుపై మరో కేసు నమోదు

/హైదరాబాద్,ఫిబ్రవరి28:బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావుపై మరో కేసు నమోదు అయింది. బాచుపల్లి పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. హరీష్‌రావు, ఆయన అనుచరులు బెదిరిస్తున్నారని కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఏ -1 గా వంశీ కృష్ణ, ఏ -2 గా హరీష్‌రావు, ఏ-3 సంతోష్‌కుమార్, ఏ-4గా పరుశు రాములు పేర్లు చేర్చారు. బీఎస్ఎన్ యాక్ట్‌ప్రకారం కేసు నమోదు చేసిన బాచుపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# బాబూ రాజేంద్రప్రసాద్‌కు సిఎం రేవంత్ నివాళి

/హైదరాబాద్,ఫిబ్రవరి28: ప్రముఖ స్వాతంత్య్ర సమరయోధుడు, భారత దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ వర్ధంతి సందర్భంగా జాతి ఆయనకు నివాళి అర్పించింది. రాజ్యాంగపరిషత్ ఛైర్మన్‌గా, స్వతత్ర భారత తొలి రాష్ట్రపతిగా ఆయన జాతికి సేవ చేశారు. జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఆబూ సేవలను స్మరించుకున్నారు.

# 2న నగరంలో ఉపరాష్ట్రపతి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

పని చేస్తూ తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆమె సూచించారు. కాగా ఉపరాష్ట్రపతి హైదరాబాద్ లోని ఐఐటిని సందర్శించి అక్కడి అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులతో ముచ్చటిస్తారని సిఎస్ తెలియజేశారు. అనంతరం నగరంలోని ఓ ప్రైవేట్ కార్యక్రమంలో కూడా పాల్గొని అదే రోజు తిరిగి న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు సి.ఎస్ సూచించారు. ఆర్ అండ్ బి శాఖ, పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వైద్యారోగ్య శాఖకు అర్హులైన వైద్యులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని సూచించారు. అదేవిధంగా, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖకు చెప్పారు. ఈ సమావేశంలో హోం స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవిగుప్తా, ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, పొలిటికల్ సెక్రటరీ రఘునందన్ రావు, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ ఎస్ హరీష్, హైదరాబాద్, సంగారెడ్డి కలెక్టర్లు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి.

# రాష్ట్రంలో అస్తవ్యస్తంగా కాంగ్రెస్ పాలన : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులు ఉన్నారు. అయితే మధ్యాహ్న భోజనం గుదిబండ శివాలయంలో చేసే అన్నదానానికి వెళ్ళి తినాలని, రాత్రి భోజనం కోసం వీరం రామాజిపల్లిలోని గంగమ్మ దేవాలయంలో అన్నదానానికి వెళ్లి తినమని విద్యార్థులకు చెప్పి హాస్టల్ సిబ్బంది వంట చేయడం మానేశారని కేటీఆర్ తెలిపారు. భోజనం కోసం అంత దూరం నడిచి వెళ్ళే ఓపిక లేక విద్యార్థులు పస్తులు ఉన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. పండగ పూట విద్యార్థులకు కనీసం భోజనం పెట్టకుండా, అన్ని కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్ళి తినమని చెప్పడం ఏంటి అని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పండగపూట విద్యార్థులను పస్తులుం చడమే ప్రజాపాలనా అని కేటీఆర్ ప్రశ్నించారు.

# భాజాపా పాలనలో అణచివేత విధానాలు

- పిసిసి విస్తృత స్థాయి సమావేశంలో ఉత్తమ్

/హైదరాబాద్,ఫిబ్రవరి28:సమాజంలో అన్ని వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్య్రం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. భాజపా పాలనలో దేశంలో అన్ని విధాలుగా అణచివేత కొనసాగుతోందని ఆరోపించారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఉత్తమ్ మాట్లాడారు. ఇప్పుడు జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమం అవసరమని వివరించారు. రాష్ట్రంలో కులగణన, ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. కుటుంబ సర్వేలో పాల్గొనని కేసీఆర్ కుటుంబం కూడా సామాజిక న్యాయం గురించి మాట్లాడుతోందని ఎద్దేవా చేశారు. ఏడాది కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని.. ప్రచారం చేయడంలో కొంత వెనుకబడిపోయామని తెలిపారు. దేశం మొత్తంలో తెలంగాణలోనే ఈ ఏడాది ఎక్కువ ధాన్యం పండించినట్లు పేర్కొన్నారు. అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని.. ఇవన్నీ జనంలోకి తీసుకెళ్లి ప్రచారం చేసుకోవాలని వివరించారు. పీసీసీ సమావేశంలో సీఎం రేవం త్‌రెడ్డితో పాటు, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

# ఆలోచనలతోనే ఆవిష్కరణలు... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**జిల్లా స్థాయి ఐడియాథాన్ కు ముఖ్య అతిథిగా హాజరయిన జిల్లా కలెక్టర్ ఖమ్మం**





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :**యస్.బి.ఐ.టి. లో నేటి సమాజంలో మనం చూసేవన్నీ ఒక్కపుడు ఆలోచనలతోనే ఆవిష్కరణలు అయ్యాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ఖాన్ అన్నారు.శుక్రవారం కలెక్టర్, స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఐడియాథాన్ కు ముఖ్య అతిధిగా పాల్గొని, విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. గతంలో వనరుల కొరత వల్ల ఆలోచనలు అమలుకు నోచుకోలేకపోయాయని, ఇపుడు ఆ పరిస్థితులు లేవని, ఇంటర్నెట్ యుగంలో ప్రపంచం ఓ కుగ్రామంలా మారిందని అన్నారు. వచ్చిన ఆలోచన పై పట్టుదలతో అడుగులు వేస్తే విజయం సిద్దిస్తుందని కలెక్టర్ తెలిపారు.మానవ మేధస్సు ఓ కర్మాగారమని, ఆలోచనలు అందు నుంచి ఉద్భవించే అద్భుతాలని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఎస్.బి.ఐ.టి. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ,ఓ అద్భుతమైన ఆలోచన ప్రపంచ గతినే మారుస్తుందని, ఇంటర్నెట్ అందుకు సాక్ష్యం అని గుర్తుచేసారు. ఈ తరం విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, రానున్న రోజులలో అద్భుతాలు సృష్టించగలరని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జి (టాస్క్) వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ఐడియాథాన్ స్పందనతో సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే ఎన్నో ఆలోచనలు పుట్టుకొచ్చాయని టాస్క్ రిలేషన్ షిప్ మేనేజర్ పి. దినేష్ తెలిపారు .పర్యావరణం, ఆరోగ్యం, విద్య, జీవన విధానం మరియు వ్యవసాయ రంగాల పై వివిధ కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన ప్రజెంటేషన్స్ భావితరాల కు మార్గదర్శిగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.జిల్లాస్థాయిలో 10 కళాశాలలు పాల్గొనగా, 313 ఆలోచనలను పంపారని, అందులో 56 ఎంపిక చేయగా 186 మంది విద్యార్థులు పాల్గొనినట్లుపాజెక్ట్ మేనేజర్ బి. బాలు ప్రవరాఖ్య తెలిపారు. జిల్లాస్థాయిలో విజయం సాధించిన టీమ్ ని రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతారని వారు తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి, ప్రిన్సిపల డా. జి. రాజ్ కుమార్ పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికేట్స్, బహుమతులు అందజేసారు.ఈ కార్యక్రమంలో టాస్క్ రిలేషన్ షిప్ మేనేజర్ పి. దినేష్, ప్రాజెక్ట్ మేనేజర్ బి. బాలుప్రవరాఖ్య, హెడొల్డ్ హై ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ యన్. అర్జున్, గేమిఫైంగ్ ఎడ్యుకేషన్ ఫౌండర్ శ్రీరామ్ సంకీర్త్, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి.శివప్రసాద్, డాజె.రవీంద్రబాబు డా.యస్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డి.లు, ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెల్ ఇంచార్జి డా.స్ఫూర్తి, అశ్వని, హరిణి, టి.పి.ఒ.యన్.సవిత,కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ పాల్గొన్నారు.

# నేషనల్ సైన్స్ డే పాల్గొన్న మాజీ కౌన్సిలర్ హరిబాబు




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కీసర :**మేడ్చల్ జిల్లా కీసర మండలం నేషనల్ సైన్స్ డే సందర్భంగా బండ్లగూడ నాగారం లోని ఎం జె పి టి బి సి డబ్ల్యూ ఆర్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్లో నేషనల్ సైన్స్ డే ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగారం మున్సిపాలిటీ 18 వ వార్డ్ మాజీ కౌన్సిలర్ పంగ హరిబాబు హాజరై సైన్స్ నానాటికి అభివృద్ధి చెందుతూ ఎన్నో దశలవారీగా ఎంతో మంది సైంటిస్టులు సైకిల్ నుండి విమానం వరకు నేడు ఉన్న కంప్యూటర్, మొబైల్ వరకు ఎన్నో ఘనంగా కనిపెడుతూ మనుషుల మనుగడకు ఈ సైంటిస్టులు ఎప్పటికప్పుడు తోడ్పడుతూ వస్తున్నారు దాని గల కారణం మనిషికి మనుగడకు గల కారణం ఈ సైన్స్ అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అయినా షకీనా మేడం కూడా సైన్స్ గురించి ఎన్నో విషయాలు చెప్పి విద్యార్థుల యొక్క ఆత్మస్థైర్యాన్ని పెంచే విషయంలో ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు ఇంకా చేయాలని మరికొన్ని విషయాలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సైదులు, నాగారం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కిష్టన్న గారి లింగం మరియుఆంజనేయులు,వమన్,బాలయ్య,తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు సన్మానం

**పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం**



**మన ప్రజా ప్రతినిది తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :**ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు.పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖకు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధి నిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు.పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన వారు ఎల్. శ్రీనివాసరావు, ఎస్సై, పిసిఆర్ ఖమ్మం,కె. మైసయ్య, ఏ ఆర్ ఎస్సై ఎస్.వీరస్వామి, ఏ ఆర్ ఎస్సై ఎఆర్ ఎండి. అజ్మతుల్లా,ఎఎస్సై తిరుమాలయపాలెం పిఎస్ ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా& ఆర్డర్ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపీ ఎ ఆర్ కుమారస్వామి, ఎ ఆర్ ఏసీపీ నర్సయ్య, సుశీల్ సింగ్, ఆర్ ఐ అప్పలనాయుడు, పోలీస్ అసోసియేషన్ రాష్ట్రఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, మోహన్ రావు, పంతులు పాల్గొన్నారు.

# మహిళా జర్నలిస్ట్ కు 14వేల ఆర్థిక సహాయం

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేత



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కాప్రా :**సహచర మహిళా జర్నలిస్ట్ మమత తండ్రి కన్నయ్య ఇస్త్రారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు తోటి విలేకరులు వారికి తోచిన మేరకు మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులు మమత ను మౌలాలి హౌసింగ్ బోర్డ్ కాలనీ రాజీవ్ నగర్ లో స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్ విలేకరులతో కలసి పరామర్శించి రూ.14 వేల ఆర్థిక సహాయం అందజేశారు మృతుని కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులలో ఒక్కరికి కష్టం వచ్చినప్పుడు ప్రతి ఒక్కరు ఐక్యతగా ముందుకు వెళ్లడం ఒకరికొకరు సాయం చేసుకోవడం అభినందనీయమన్నారు.ఆర్థికసహాయం అందజేత లో కాప్రా ప్రెస్ క్లబ్బులకు సంబంధించిన సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శు లు పటేల్ నర్సింహులు యాదవ్, దొమ్మటి కిరణ్ కుమార్, గుమ్మడి రోజరాణి,బెల్దే అశోక్, ఏంపల్లి పద్మారెడ్డి, వెంకట్, రామచంద్ర మూర్తి,గంగికృష్ణ,ముత్యం ముకేశ్ గౌడ్,జి.శ్రీనివాస్ రావు,గుమ్మడిహరిప్రసాద్,నిరంత్ గౌడ్,కిర్తి శ్రీనివాస్పాల్గొన్నారు.

# మద్యం ప్రియులకు చేర్యాల సీఐ శ్రీను కౌన్సిలింగ్

**మద్యం సేవించి వాహనం నడిపిన వాహనదారులకు చేర్యాల సర్కిల్ కార్యాలయంలోని ఆవరణలో చేర్యాల సిఐ శ్రీను కౌన్సెలింగ్ నిర్వహించారు**



**మనప్రజాప్రతినిధి//చేర్యాల:**చేర్యాల సర్కిల్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన వ్యక్తులు వివిధ ప్రాంతాల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని బ్రీత్ ఎనలైజర్ తో చెక్ చేయగా మద్యం సేవించి ఉన్నట్లు రిపోర్ట్ రాగా మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇరవై ఎనిమిది మంది వాహనదారులకు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా చేర్యాల సీఐ శ్రీను, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వద్దనే ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని మీరు మీ కుటుంబ సభ్యులను భార్య పిల్లలను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి వాహనాలు నడపాలని,ఈ సందర్భంగా మద్యం సేవించిన వారితో ఈరోజు నుండి మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయించారు. కౌన్సెలింగ్ వచ్చిన ఇరవై ఎనిమిది మందిని విడతలవారీగా కోర్టుకు పంపించడం జరుగుతుందని తెలిపినారు.ఈ కార్యక్రమంలో ప్రొబిషనరీ ఎస్ఐ మానసా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అధికార పార్టీ ప్రతినిధి. రెడ్డివారి గురవారెడ్డి ఆవేదన...






**మన ప్రజా ప్రతినిధి ఏర్పేడు మండలం:**ఆనాటి వైసిపి ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టడం వల్లే ఈనాడు న్యాయస్థానాలు చుట్టూ తిరుగుతున్నాం 28-2-2025 శుక్రవారం యువ నేత జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రస్తుత మంత్రివర్యులు నారా లోకేష్ గారి యువ గళం పాదయాత్ర సందర్భంగా శ్రీ కాళహస్తి పట్టణంలో ఆనాటి సైకో ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పిల్లసైకో మధుసూదన్ రెడ్డి సారధ్యంలో అన్యాయంగా అక్రమంగా నమోదు చేసిన అక్రమ కేసు సందర్భంగా న్యాయస్థానంలో కోర్టు వాయిదాకి మరి ప్రస్తుతం శివరాత్రి బ్రహ్మోత్సవాలు అయిన న్యాయస్థానం మీద ఉన్న గౌరవంతో అక్రమ కేసులు అయిన రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి రాష్ట్ర కార్యదర్శి దశరదచారి పట్టణ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ క్లస్టర్ ఇంచార్జ్ కంటా రమేష్ పార్లమెంట్ బిసి కార్యనిర్వాహ కార్యదర్శి భాస్కర్ గౌడ్ నియోజకవర్గ బీసీ ప్రధాన కార్యదర్శి మునిరాజ యాదవ్ పట్టణ యువత అధ్యక్షుడు అద్దంకి కిట్టు న్యాయవాది జై సారధితో కలిసి హాజరవ్వడం జరిగింది మరి నాయకులు మాట్లాడుతూ ఈరోజు గతంలో ప్రభుత్వంలో ఉండి పెద్ద ఎత్తున పార్టీ నాయకులైన మాలాంటి వారందరిపై ప్రజలపై అక్రమ కేసులు నమోదు చేసిన సైకో ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి మధుసూదన్ రెడ్డి అన్నారు ఈరోజు కోర్టులకు తిప్పుతున్నటువంటి వైనాన్ని తీవ్రంగా తప్పుపడుతూ ఆనాటి సైకో ప్రభుత్వాన్ని జగన్ మోహన్ రెడ్డి వైఖరిని ఖండిస్తున్నాం మరి అధికారంలో ఉన్న ఆనాటి సైకో పెట్టిన కేసులు ఇప్పటికీ మమ్మల్ని వదిలిపెట్టకుండా కోర్టులో చుట్టూ తిప్పడం కొంత బాధగా ఉన్నా మరి చట్టాన్ని గౌరవిస్తున్నాం ప్రస్తుతం ఉన్న కేసుల్లో అరెస్టు అయిన వైసిపి నాయకులు గురించి ఈరోజు జగన్మోహన్ రెడ్డి దెయ్యాలు వేదాలు వల్లి ఇచ్చే విధంగా శుద్ధ మాటలు మాట్లాడటం నీతి వాక్యాలు చెప్పడం చాలా దారుణం అని వారి విధానాన్ని ప్రజలకు తెలియపరుస్తున్నాం

# వాణి నికేతన్ హై స్కూల్ లో సైన్స్ దినోత్సవ వేడుకలు



**మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 28 ఫిబ్రవరి :** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణి నికేతన్ హైస్కూల్లో సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో శుక్రవారం విద్యార్థులు తయారుచేసిన 150 ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 1928 ఫిబ్రవరి 28 న భౌతిక శాస్త్రవేత్త సివి రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్నందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. మానవుని మనగడ సైన్స్ పై ఆధారపడి ఉందన్నారు. విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు. భారత ప్రభుత్వము సైన్స్ అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనిధి, సైన్స్ టీచర్లు రాజు, కళ్యాణి, పద్మ, శాంత, సుమంగళి, ఉష, జలజ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సైన్స్ తోనే అంతరిక్ష రహస్యాలు,అజ్ఞానపు చీకటిని తరిమే హస్తం సైన్స్ :విశ్వశాంతి లో జాతీయ సైన్స్ దినోత్సవం




**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఫిబ్రవరి 28:** మానవ ప్రగతికి మూల కారణమైన జాతీయ సైన్స్ దినోత్సవం (నేషనల్ సైన్స్ డే) పురస్కరించుకొని విశ్వశాంతి విద్యాలయంలో శుక్రవారం సైన్స్ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రముఖ భారతీయ భౌతిక శాస్త్రవేత్త సి.వి . రామన్ చేసిన గొప్ప శాస్త్రీయ పరిశోధన (రామన్ ఎఫెక్ట్) కు గుర్తింపుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న దేశవ్యాప్తంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం జరుగుతుందని విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు పేర్కొన్నారు.విద్యార్థులలో సైన్స్ పట్ల అభిరుచిని, ఆసక్తిని, ప్రాధాన్యతను ,ప్రాముఖ్యతను పెంచేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మానవ ప్రగతికి మూలం, అజ్ఞానపు చీకటిని తరిమే అస్త్రం సైన్స్ అని వివరించారు. మనలో సైన్స్ జిజ్ఞాసను, చైతన్యాన్ని, వెలుగును నింపాలని ఆకాంక్షించారు. ఊహలకు రెక్కలు తెచ్చి అంతులేని రోగాలు మొదలుకొని అంతరిక్ష రహస్యాల వరకు సైన్స్ ఔషధంగా పనిచేస్తుందన్నారు.ప్రశ్నలు రేకెత్తించడంలో, పరిశోధనలు చేయడంలో,సాంకేతిక కలలను సహకారం చేసేందుకు సైన్స్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం






**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :**స్థానిక శ్రీ చైతన్య పాఠశాల ముస్తఫా నగర్ ఖమ్మం నందు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన డాక్టర్ రమేష్ విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రాజెక్ట్ లను మరియు వర్కింగ్ మోడల్స్ ను చూసి అభినందించారు.పాఠశాల ప్రిన్సిపల్ ఇస్మాయిల్ మా ట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సైన్స్ అండ్ టెక్నాలజీ విషయాలలో అవగాహన పెంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రైమరీ ఇన్చార్జి అజిత,ప్రీ ప్రైమరీ ఇన్చార్జి సంధ్య,డీన్ ప్రవీణ్ , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల యాజ మాన్యం చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ డైరెక్టర్ శీవిద్య ,డీజీఎం చేతన్ ,ప్రీ ప్రైమరీ కోర్డినేటర్ గౌతమి,ప్రైమరీ కోర్డినేటర్ పార్వతి,హై స్కూల్ కోర్డినేటర్ కృష్ణారావువిద్యార్దులను అభినందించారు.

# సైకిల్ పై నుండి పడి వ్యక్తి మృతి



**మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:** మర్పడగ గ్రామానికి చెందిన గుడికందుల బిక్షపతి వయస్సు40 సంవత్సరాలు పెయింటింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు, ఇంట్లో సరుకులు తీసుకురావడానికి గాను గురువారం నాడు కిరాణా షాప్ కి వెళ్లి తిరిగి వస్తున్నా క్రమంలో బొంతల శ్రీనివాస్ రెడ్డి ఇంటి ముందు సైకిల్ అదుపుతప్పి క్రింద పడగ తలకు బలమైన రక్తగాయం అయ్యింది. సంఘటన చూసిన గ్రామస్తులు,కుటుంబ సభ్యులు బిక్షపతిని వెంటనే 108 అంబులెన్స్ లో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అక్కడ చికిత్స పొందుతూ చనిపోయాడని మృతుని భార్య మౌనిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్టు త్రి టౌన్ పోలీసులు తెలిపారు.

# ఆర్టీఐ ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ నియోజకవర్గ అధ్యక్షులుగా శివ నాయక్



**నేరేడుచర్ల//మనప్రజాప్రతినిధి :**సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ సూర్యాపేట జిల్లా హుజుర్నగర్ నియోజకవర్గం అధ్యక్షులు గా పాలకవీడు మండలం బెట్టే తండ గ్రామానికి చెందిన ధీరావత్ శివ నాయక్ నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షులు రామక్రిష్ణ,ప్రధాన కార్యదర్శి జానకి రాములు సూచనల మేరకు శుక్రవారం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైయిన శివ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సొసైటీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సహా చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సమాచార హక్కు చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా టైలర్స్ డే



**మన ప్రజాప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 28:**చేగుంట మండల టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన టైలర్స్ "డే" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి టైలర్స్ డే శుభాకాంక్షలు తెలియచేసిన కాంగ్రెస్ నాయకులు, ప్రముఖ సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి, మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్, అనంతరం టైలర్స్ మెంబర్లకు అయిత పరంజ్యోతి శాలువాతో సన్మానం చేసారు ఈ కార్యక్రమంలో , టైలర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల అనుచరులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గాదె సత్యనారాయణ మృతి



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఫిబ్రవరి 28:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో స్థానిక కాకర్లపల్లి రోడ్డు లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక అనుచరుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గాదె సత్యనారాయణ శుక్రవారం రోజు మృతి చెందారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజకీయ ప్రస్థానం మొదలైన తొలినుంచి అప్పుడు తెలుగు దేశం పార్టీ లో ఆ తర్వాత తుమ్మల బిఆర్ ఎస్ లోకి వెళితే ఆయన అడుగుజాడల్లో వెంటనే బిఆర్ ఎస్ పార్టీ లో చేరారు.2023 లో తుమ్మల నాగేశ్వరరావు అనూహ్యంగా కాంగ్రెస్ పార్టీ లో చేరడంతో తుమ్మల పిలుపు మేరకు గాదె సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ లో చేరి కొనసాగు తున్నారు.మంత్రి తుమ్మల కు అత్యంత సన్నిహితుడిగా,నమ్మకస్తుడిగా ఉన్నారు. విషయం తెలుసుకున్న మంత్రి తుమ్మల గాదె సత్యనారాయణ చాలా మంచి వ్యక్తి అని ఆయన ప్రజల కోసం ఎప్పుడూ పరితపిం చే వారని ఆయన మృతికి తీవ్రసంతాపం వ్యక్తంచేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# క్విజ్ పోటీలో విద్యార్థుల ప్రతిభ




**ప్రజా ప్రతినిధి రేణిగుంట మండలం** :రేణిగుంట మండలం అమరరాజా విద్యాలయంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు అమర రాజా విద్యాలయం28 కరకంబాడి లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయు రాలు గ్లోరి దేవప్రియ మాట్లాడుతూ ఫిబ్రవరి 28 1928 న సర్ సి.వి రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్నాడు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి ఎనలేని గుర్తింపు తెచ్చిన ఆవిష్కరణ అన్నారు. ప్రపంచ స్థాయిలో అగ్ర నాయకత్వ స్థాయికి చేర్చడంలో, శాస్త్ర సాంకేతిక రంగాల పాత్ర, శాస్త్రజ్ఞుల పాత్ర వెలకట్టలేనిది. జాతీయస్థాయిలో సైన్స్ స్ఫూర్తిని చాటడం, వ్యాప్తి చేయడం ఈ నేషనల్ సైన్స్ డే లక్ష్యాలు అని తెలిపారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు నిర్వహించిన క్విజ్ లో విద్యార్థులు వారి ప్రతిభను చాటారు. విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# శాతవాహన యూనివర్సిటీ సైన్స్ కళాశాలలో సైన్స్ డే ని పురస్కరించుకొని వ్యాసరచన పోటీలు




**మనప్రజాప్రతినిధి//శాతవాహన విశ్వ విద్యాలయంలోని యూనివర్సిటీ:** శాతవాహన విశ్వ విద్యాలయంలోని యూనివర్సిటీ సైన్స్ కళాశాల నందు సైన్స్ డే ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీలను నిర్వహించామని ప్రిన్సిపాల్ డా. జయంతి గారు తెలిపారు.భారతదేశ అభివృద్ధి, పరిశోధనలో యువత యొక్క పాత్ర అనే అంశం పైన వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వారి ప్రతిభ ని కనబరిచారు. ఈ కార్యక్రమం లో వృక్షశాస్త్ర విభాగాధిపతి డా. సాయిని కిరణ్, అధ్యాపకులు డా. నరసింహ మూర్తి మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు-పూర్ణాహుతి

**మనప్రజాప్రతినిధి//శ్రీశైలం:**నంద్యాల జిల్లా శ్రీశైలం ఫిబ్రవరి 28 (మన ప్రజాప్రతినిధి )మహాశివరాత్రి పురస్కరించుకొని నవాహ్నిక దీక్షతో పదకొండు రోజుల పాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో పదవరోజైన (28.02.2025) ఉదయం శ్రీ స్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిగాయి. తరువాత శ్రీ స్వామివారి యాగశాల యందు శ్రీ చండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. రుద్రహోమం, చండీహోమం జరిపించడ్డాయి.తరువాత యాగ పూర్ణాహుతి, వసంతోత్సవం, అవబృథం, త్రిశూలస్నానం, కార్యక్రమాలు జరిపించబడ్డాయి. పూర్ణాహుతి కార్యక్రమంలో శాస్త్రోక్తంగా నారికేళాలు, పలు సుగంధ ద్రవ్యాలు, ముత్యం, పగడం, నూతన వస్త్రాలు మొదలైన ద్రవ్యాలను హోమగుండంలోకి ఆహుతిగా సమర్పించి యాగ కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగింది.అనంతరం జరిగిన



వసంతోత్సవంలో ఆలయ అర్చకులు, వేదపండితులు వసంతాన్ని (పసుపు, సున్నం కలిపిన మంత్ర పూరిత జలం) సమంత్రకంగా భక్తులపై ప్రోక్షించారు.తరువాత జరిగిన అవబృథస్నానంలో చండీశ్వరస్వామికి ఆలయపుష్కరిణి వద్ద ఆగమశాస్త్రోక్తంగా



స్నపన కార్యక్రమం నిర్వహించబడింది. చివరగా త్రిశూలస్నాన కార్యక్రమంనిర్వహించబడింది.ఈకార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, అర్చకస్వాములు, అధ్యాపక (స్థానాచార్యులు) వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన సందర్భంగా హెలిప్యాడ్, పబ్లిక్ మీటింగ్ స్థలాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ:రావుల గిరిధర్ ఐపీఎస్

**వనపర్తి జిల్లా 28 మన ప్రజా ప్రతినిధి :**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మార్చి నెల 2న వనపర్తి జిల్లా పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో హెలిప్యాడ్, బహిరంగ సభ, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో బాలుర పాఠశాల వివిధ కార్యాలయాలను మార్చి నెల 2వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు మరియు పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలాకు వస్తున్న దృష్ట్యా వనపర్తి కేంద్రంలో హెలీప్యాడ్, పార్కింగ్, బారికేడింగ్, ఏర్పాట్లను శుక్రవారం రోజు



ఉదయం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ జిల్లా పోలీసు అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సిఎం, పర్యటన సజావుగా జరిగేలా శాఖ పరంగా పటిష్ట భద్రత చర్యలు ఏర్పాటు చేయాలని సూచించారు.వి ఐ పి, ప్రజా ప్రతినిధులకు వేరు వేరుగా పార్కింగ్‌కు అనువైన స్థలాన్ని గుర్తించాలని తెలిపారు.బహిరంగ సభకు దూరంగా ప్రజా ప్రతినిధులు, అధికారులకు పార్కింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. వాహనాల మూవ్మెంట్ సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అవసరమైన చోట బ్యారికేడ్ల నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. కార్యక్రమం సజావుగా జరిగేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు పోలీస్ శాఖకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు, బిసిఆర్బి డిఎస్పీ, ఉపమామహేశ్వరరావు, వనపర్తి సీఐ, క్రిష్ణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, గోపాల్ పేట్ ఎస్సై, నరేష్, చిన్నంబావి ఎస్సై, జగన్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# సీఎం బహిరంగ సభ విజయవంతనికి ఎమ్మెల్యే దిశ నిర్దేశం

**వనపర్తి జిల్లా 28 మన ప్రజా ప్రతినిధి :**ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. వనపర్తి పట్టణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి మరియు శంకుస్థాపన కార్యక్రమాలకు మార్చ్ 2 వ తేదీన ఆదివారం రోజున వనపర్తి కి వస్తున్న సందర్భంగా వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల గ్రౌండ్లో జరగబోయే బహిరంగ సభను పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు



అందరూ పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి ప్రతి వార్డు నుంచి ప్రజలను పెద్ద ఎత్తున తరలించాలని వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ కు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లకాకుల సతీష్ మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య మాజీ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు మాజీ కౌన్సిలర్ కు 33 వార్డుల అధ్యక్షులకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్య కర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# లక్ష్యానికి అనుగుణంగా వస్త్ర ఉత్పత్తి చేయాలి

## హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్

**మనప్రజాప్రతినిధి/రాజన్నసిరిసిల్ల, తేదీ, 28 ,ఫిబ్రవరి :**సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ ప్రకారం లక్ష్యానికి అనుగుణంగా వస్త్రం ఉత్పత్తి చేయాలని హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ సూచించారు. సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమకు చెందిన యజమానులు, ఆసాములు, కార్మికులు, టెక్స్టైల్ పార్క్ పరిశ్రమల యజమానులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ల వివరాలను వెల్లడించారు. ఇప్పటిదాకా ఎంత ఉత్పత్తి చేశారో ఆరా తీశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలు, సమగ్ర శిక్ష అభియాన్, మహిళా శక్తి చీరల ఆర్డర్లపై సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆయా శాఖలకు ఆయా శాఖల నుంచి సిరిసిల్ల వాసన పరిశ్రమకు అందించిన ఆర్డర్లలో 50 శాతం మార్చి 15వ తేదీలోగా అందజేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయా వస్త్రాల ఉత్పత్తిలో ఏమైనా ఇబ్బందులు



ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. గతంలో తాము ఉత్పత్తి చేసిన వస్త్రాలకు సంబంధించిన బిల్లులు చెల్లించాలని, సెస్ విద్యుత్తు బ్యాక్ బిల్లింగ్ సమస్య పరిష్కరించాలని,యంత్రాల కొనుగోలు తదితర అంశాలకు సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ మాట్లాడుతూ జిల్లాలోని యజమానులు,ఆసాములు,కార్మికుల్లో అర్హులైన వారందరికీ బ్యాంకుల నుంచి రుణాలు అందజేసే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. వివిధ శాఖలకు సంబంధించిన బకాయిలను త్వరలోనే అందజేస్తామని ప్రకటించారు. విద్యుత్ బ్యాక్ బిల్లింగ్ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఆరు నెలల పాటు ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దీనికి అనుగుణంగా సిరిసిల్లలోని పరిశ్రమ బాధ్యులు ప్రణాళిక ప్రకారం ఉత్పత్తి చేయాలని, మిగతా రోజుల్లో ప్రైవేట్ మార్కెట్ నుంచి ఆర్డర్లు పొందేలా సిద్ధం కావాలని సూచించారు. మార్కెట్ అనుగుణంగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పరిశ్రమకు సంబంధించి వివిధ సమస్యలపై చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల సమీక్షించారని గుర్తు చేశారు. వస్త్ర పరిశ్రమ బాధ్యులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే రాతపూర్వకంగా తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు. వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. వస్త్ర పరిశ్రమ బాధ్యులు ఆయా శాఖల ఆర్డర్లు తీసుకుని పూర్తి చేసి అందజేయాలని ఆదేశించారు. దీంతో ఇంకా ఆర్డర్లు వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు. ఆలస్యం అయితే పరిశ్రమపై ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యార్న్ బ్యాంక్ నుంచి ముడి సరుకు పంపిణీలో ఇబ్బందులు త్వరలోనే అన్ని పరిష్కరిస్తామని తెలిపారుఈ సమావేశంలో జిఎం టీ.జీ.ఎస్.కో రఘునందన్, ఎ.డి టీ.జీ.ఎస్.కో సందీప్ జోషి గౌతమ్, ఏ.డి. హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్ సాగర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జనాభా దామాషా ప్రకారం బీసీల లెక్క తేల్చాలి..

## రాజకీయ నాయకులు, బిసి సంఘాల నేతలు, బిసి మేధావుల డిమాండ్

**హిమాయత్ నగర్ (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక) :** దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిజంగా బిసి బిడ్డ అయితే దేశ వ్యాప్తంగా జన గణనతో పాటు కులగణన చేపట్టాలని పలువురు రాజకీయ నాయకులు, బిసి సంఘాల నేతలు, బిసి మేధావులు డిమాండ్ చేశారు. తద్వారా జనాభా ప్రతిపాదికన చట్టసభలతో పాటు విద్యా, ఉద్యోగల్లో రిజర్వేషన్లు అమలు చేసి దశబద్దాల కాలంగా సామాజికంగా ఆర్థికంగా వెనకబాటుకు గురవుతున్న బిసి వర్గాల ప్రధాని ఓ బిసి బిడ్డగా న్యాయం చేయాలన్నారు. బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూంభవన్ దేశ జన గణనలో కుల గణన, బిసిలకు చట్ట సభల్లో 50శాతం రిజర్వేషన్లు జనాభా ప్రతిపాదిక స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి టి. చిరంజీవులు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, ప్రొఫెసర్ మురళి మనోహర్, ప్రొఫెసర్ ప్రభాంజన్ యాదవ్, వృత్తి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ , బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్, బత్తుల సిద్దేశ్వర్, బిసి టైమ్స్ సూర్యారావులు ప్రసంగించారు. దేశ జన గణనలో బిసి కులగణన , బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు






జనభా ప్రతిపాదికన నిధులు, తదితర డిమాండ్ల సాధన కోసం రానున్న కాలంలో అన్ని బిసి సంఘాలు, శక్తులు, వక్తులు, ఐక్య కార్యచరణగా ఏర్పడి ఉద్యమాలను నిర్మించేందుకు ముందుకు రావాలని ఈ రౌండ్ టేబుల్ సమావేశం బిసిలందరికీ పిలుపునిస్తూ తీర్మానించింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు స్వాగతం పలికగా, ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి వందన సమర్పణ చేశారు. ఈ రౌండ్ సమావేశంలో రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బొడ్డుపల్లి కృష, చింతకింది కుమార స్వామి, ఎల్. శ్రవ, ఎశాల అశోక్, కల్లెం కృష్ణ, కె.ప్రమీల, దీటి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.